# పగ సాధిస్తా!

## GHOST STORY

1976వ సంవత్సరం...

పాకిస్తాన్‌లోని కరాచీ నగరం...

అర్ధరాత్రి సమయం...

ఒక కారు రోడ్డు మీద వేగంగా పోతున్నది. ఫ్రంటు సీటులో ఒక అందమైన యువతి ఉంది. ఆమె పేరు 'రాహిరా'. డ్రైవింగ్ సీట్లోని వ్యక్తి ఆమె సోదరుడు. వారిద్దరూ ఫ్రెండ్స్ వద్దకు వెళ్ళి తిరిగొస్తున్నారు.

"భయ్యా!... రజియా పెట్టుకున్న నెక్‌లెస్ చాలా బాగుంది కదూ!..." వీణానాదంలా ఉంది ఆమె కంఠ స్వరం.

"నీ పెండ్లికి అటువంటిది చేయించమంటావా?..."

"నీ కెప్పుడూ నా పెండ్లి గొడవే భయ్యా!... సిగ్గుపడుతూ చిరునవ్వు నవ్వింది. అందమైన ఆమె పలువరుస తృటికాలం తళుక్కున మెరిసాయి... దూరంగా ఏదో వెహికల్ లైట్లు కనిపించాయి. వేగం తగ్గించడానికి బ్రేకు వేసాడు ఆమె సోదరుడు, ఆశ్చర్యంగా కారు వేగం తగ్గలేదు. భయంతో అతడి కళ్ళు పెద్దవయ్యాయి. మళ్ళా ప్రయత్నించాడు. 'ప్చ్... లాభం లేదు. బ్రేకులు పని చెయ్యటం లేదు...'

ఆందోళనతో అతడి ముఖంలో స్వేదం అలుముకున్నది.

"ఏమయింది భయ్యా!"

"బ్రేకులు ఫెయిలయ్యాయి" హీన స్వరంతో అన్నాడు. కారు వేగాన్ని ఎలా కంట్రోలు చెయ్యాలో అతడికి తోచలేదు. దగ్గరవుతున్న వెహికల్ లైట్లకు వాళ్ళ కళ్ళు జిగేల్మన్నాయి. కొద్ది నిముషాల్లో రెండు వాహనాలు గుద్దుకుంటాయని అతడికి అర్థం అయింది... అదే వేగంలో షార్ప్‌గా స్టీరింగ్ పక్కకు కోసాడు. వెహికల్ దాటిపోయింది మరుక్షణంలో ధన్‌మన్న పెద్ద శబ్దంతో వాళ్ళకారు రోడ్డు పక్కనున్న ఎలక్ట్రిక్ పోల్‌ను గుద్దుకొని తలకిందులైపోయింది. విసురుగా తెరుచుకున్న డోర్‌లోంచి రక్తసిక్తమైన 'రాహిరా' శరీరం రోడ్డుమీద పడిపోయింది. డ్రైవింగ్ సీటులోనే ప్రాణాలు వదిలాడు ఆమె సోదరుడు.

ఒక సంవత్సరం తరువాత...

నైట్ క్లబ్‌లోంచి బయటకు వచ్చిన ఉస్మాన్ ఎదురుగా డోర్ తీసి, కూర్చొని కారు స్టార్టు చేసాడు. ఉస్మాన్ ప్రముఖ పారిశ్రామిక వేత్త కాక, పక్కా శృంగార పురుషుడు కూడ. క్లబ్‌లో తన కౌగిట్లో వాలిన డాన్సర్ [illegible] గుర్తుకు తెచ్చుకుంటూ డ్రయివ్ చేస్తున్నాడు.

సడన్‌గా ఒక స్ట్రీట్ లైట్ కింద నుండి ఒక యువతి కారు కడ్డం వచ్చి ఆపమంటూ చెయ్యి చూపించింది. కారు ఆపి డోర్ తెరిచాడు. నీలిరంగు చీరలో ఉన్న ఆ యువతి ముఖం సరిగా కనిపించలేదు. కారు బయలు దేరింది. తన పక్కనే ఉన్న ఆ యువతి, అసాధారణ సౌందర్యవతి అని అతడికి తేలిక గానే అర్థం అయింది. పల్చటి చీర కింద నుండి ఆమె నాజూకు దేహం వెన్నెల రంగులో కనిపిస్తున్నది.

'ఈ యువతిని మాటల్లో పెట్టి తన బంగళాకు తీసుకెళితే... కాసేపు ప్రతిఘటించినా చివరకు లొంగకేం చేస్తుంది?...' ఈ ఆలోచనకే అతడి నరాలు జివ్వు మన్నాయి.

"ఎక్కడదాక వెళుతున్నారు?..." తమ మధ్య అలుముకున్న నిశ్శబ్దాన్ని భగ్నం చేస్తూ అడిగాడు.

ఏదో [illegible] ధ్వని...

తల పక్కకు తిప్పాడు. ఆ సౌందర్యవతి ముఖం స్థానంలో ఒక కపాలం కనిపించింది. భయంతో వెర్రికేక పెట్టాడతడు.

కంగారుగా కారు ఆపబోయి బ్రేకు బదులు ఆక్సిలేటర్‌ను తొక్కాడు. విల్లు నుండి సంధించిన బాణంలా కారు దూసుకు పోసాగింది. హఠాత్తుగా అతడికి రోడ్డు మీద నీలం చీర యువతి కనిపించింది. అతడికి మతిపోయినట్లయింది. 'తన పక్కనున్న యువతి రోడ్డు మీదెలా ప్రత్యక్షమయింది...' భయపడుతూనే పక్కకు చూసాడు ఉస్మాన్. నీలం చీర

మహావాది హనుమంతరాయలు



యువతి తన పక్కనే నవ్వుతున్నది.
కారుడోర్ తీసి బయటకు దూక
బోయాడు. అప్పటికే ఆలస్యమైపో
యింది. రోడ్డు పక్కనున్న రాళ్ళ
గుట్టను ఢీకొని తల్లకిందులైపో
యింది కారు. అతి దారుణంగా
మరణించాడు ఉస్మాన్.

గత సంవత్సరం 'తాహిరా'
కూడ అదే నెల, అదే రోజున
మరణించింది. అంతే కాక మరణిం
చిన ప్రదేశం, సమయం అదే...

ఈ ప్రమాదం జరిగిన సంవ
త్సరానికి...

అది కార్లను బాగుచేసే గారేజి.
మెకానిక్ అబ్దుల్ రవూఫ్ పని
ముగించేసరికి అర్ధరాత్రి కావస్తు
న్నది. ఒక్క కిక్‌తో స్కూటర్
స్టార్టువేసి ఇంటికి బయలుదేరాడు.
చలిగాలి విసురుగా అతడి శరీరాన్ని
తాకి వణికిస్తున్నది. రోడ్డు పక్కన
లైట్లు అక్కడక్కడ వెలుగుతు
న్నాయి. వాటి మధ్య చీకటి క్రీ
నీడలు. జడల భూతాల్లా కనిపిస్తు
న్నాయి. అనిరవ నిశీథిలో ఒక
అమ్మాయి చకచక నడుము పం
టూ రోడ్డు కడ్డంగా నిలిచింది.
కీచ్‌మంటూ స్కూటర్ ఆగిపో
యింది. పరీక్షగా ఆ అమ్మాయిని
చూసాడు రవూఫ్. అపురూప
లావణ్యం ఆమెలోని క్షిప్తమై
ఉంది.

"లిఫ్ట్ ప్లీజ్!" అర్ధరాత్రి అంద
గత్తె అభ్యర్థనను అతడెలా కాదన
గలడు.

ఆమెను పిలియన్ మీద కూ
ర్చోబెట్టుకొని బయలుదేరాడు. మ
ధ్య మధ్య బ్రేక్ వేసినప్పుడు ఆమె
రొమ్ములు మెత్తగా అతడి వీపులో
దిగి పోతున్నాయి. ఆమె సుకు
మార దేహం నుండి వస్తున్న
మృధుమధుర పరిమళం అతడ్ని
వివశుడ్ని చేస్తున్నది. 'ఈమె పొం
దు లభించినవాడు ఎంత అదృష్ట
వంతుడో కదా!...' మనసులో
అనుకున్నాడు.

— జంక్షన్ దగ్గర ఆపండి...'

స్కూటర్ ఆపాడు.

'థాంక్స్!'.. వయ్యారంగా ఆమె కొద్ది అడుగులు వేసి మాయమైంది.

తన కళ్ళను తానే నమ్మలేక భయంతో నిశ్చేష్టుడై పొయ్యాడు రవూఫ్. మర్నాడు ఉదయం తన మిత్రులకు, తోటి వర్కర్లకు రాత్రి అనుభవాన్ని చెప్పాడు కానీ ఎవరూ నమ్మలేదు. ఈ సంఘటన జరిగిన నాలుగు రోజులకు హై ఫీవర్‌తో మరణించాడు రవూఫ్.

ఖచ్చితంగా ఒక సంవత్సరం తరువాత...

జూలై 17వ తేదీ అర్ధరాత్రి సమయం...

కస్టమ్స్ డిపార్టుమెంటుకు చెందిన ఒక సీనియర్ పోలీసాఫీసర్ పార్టీనుండి తిరిగొస్తున్నాడు. నీలం రంగు చీర కట్టుకున్న ఒక యువతి కారాపమంటూ చేత్తో సైగచేసింది. కారు ఆమె సమీపంలో ఆపాడు. చుట్టూ నిర్జనంగా ఉంది. ఆమె తప్ప మరెవ్వరూ లేరు.

"ఎక్స్‌క్యూజ్‌మీ సర్!... నేనొక ప్రమాదంలో గాయపడ్డాను. దయచేసి నన్ను ఇంటికి చేరుస్తారా?

ఆ అమ్మాయి మెడమీద చేతుల మీద ఉన్న గాయాలనుండి ఇంకా రక్తం స్రవిస్తూనే ఉంది.


"చూడండి మిస్!... ఈ పరిస్థితిలో మీరు ఇంటికి వెళితే ప్రాణాపాయం కలగవచ్చు. అందుకని ముందు మనం హాస్పటల్‌కి వెళదాం. అక్కడి నుండి మీ ఇంటికి చేరుస్తాను..."

"నోసర్!... ఇప్పుడు నేను హాస్పటల్‌కు రాలేను... నన్ను త్వరగా మా ఇంటి దగ్గర దింపితే మా ఫామిలీ డాక్టరును పిలిపించుకుంటాను..." ఆ అమ్మాయి పట్టుబట్టడంతో కారును ఆమె చెప్పిన బంగళా ముందు ఆపాడు. ఆశ్చర్యంగా ఆమె కొన్ని అడుగులు వేసి మాయమైంది. ఇది జరిగిన మూడు రోజులకు అతడు ఓపి యం స్మగ్లర్‌తో పోరాటంలో మరణించాడు.

టైము, తేది తప్పకుండ సంభవించిన ఈ మరణాలతో కరాచీ నగరం అల్లకల్లోలం అయింది. పోలీసుల పరిశోధనలతో ఈ మరణాల వెనక ఉన్న మిస్టరీ కూడ బయట పడింది. 'తాహిరా' ఒక అసమాన సౌందర్యరాశి. ఆమెను సొంతం చేసుకోటానికి ఇండస్ట్రియలిస్టు ఉస్మాన్ ప్లాన్ వేసాడు. తన మిత్రుడైన పోలీసు ఆఫీసర్ మెకానిక్ రవూఫ్ సాయంతో కారు బ్రేకులు తీయించాడు. ఈ ప్రమాదంలో సోదరుడు మరణించి 'తాహిరా' ఒంటరిదై ఉస్మాన్ వల్లో పడుతుందని కుట్రదారులు భావించారు.

అయితే దురదృష్టవశాత్తు 'తాహిరా' కూడా మరణించింది. ఆమె ఆత్మ తన మృతికి కారకులైన వారి మీద పగ తీర్చుకున్నది. ప్రతి సంవత్సరం ఆమె ఆత్మ జూలై 17వ తేదీ అర్ధరాత్రి ఎవరో ఒకరి కంట పడుతూనే ఉంది. ఆ దురదృష్టవంతుడు త్వరలోనే అకాల మరణం పొందుతున్నాడు...

## తగిన శాస్తి




రాధికా హోటల్‌లో టీ తాగి బిల్ తీసుకుని కౌంటర్ వద్దకు వచ్చాడు రమణరావు. కౌంటర్ మీద బిల్ పెట్టి ఒక రూపాయి నోటు తీసి కౌంటర్‌లో కూర్చున్న సన్యాసి రావుకి ఇచ్చాడు. సన్యాసిరావు అది పుచ్చుకుని రమణరావు చేతిలోఅగ్గిపెట్టె పెట్టాడు. రమణరావు అది చూసి ఆశ్చర్యపోయి — ఏమండీ! నేను టీ తాగి బిల్ పే చేశాను. నాకు అగ్గిపెట్టె కావాలని అడగలేదే. మరి మీరు దేనికి ఇచ్చినట్లు? అని అడిగాడు. దానికి సన్యాసిరావు నవ్వుతూ మీరు అడగకపోయినా మే మిచ్చాం ఎందుకంటే టీ. 75 పైసలే ఇరవై ఐదు పైసలు చిల్లర లేదు కనుక పావలా విలువ చేసే అగ్గిపెట్టె ఇచ్చాను. పట్టుకెళ్ళండి అని న్నాడు సన్యాసిరావు. రమణరావు సైలెంట్‌గా వెళ్ళిపోయాడు.

అప్పుడు సన్యాసిరావు ప్రక్కనే కూర్చున్న కొడుకుని పిలిచి ఒరేయ్ కుమార్ చూశావా తెలిసి? అని అడిగాడు. ఇందులో తెలిసి ఏముంది నాన్నా పావలా విలువ చేసే అగ్గిపెట్టె ఇచ్చావ్ అంతేగా? అన్నాడు కుమార్. ఓరి పిచ్చి వెధవా అంటూ క్యాష్ బాక్స్ లాగి ఇదిగో ఇందులో చూడు అనగానే కుమార్ అందులోకి చూసి ఆశ్చర్యపోయాడు. అందులో చాలా చిల్లర ఉంది. ఇది ఏమిటి నాన్నా చిల్లర చాలా ఉందిగా, మరి అగ్గిపెట్టె ఎందుకు ఇస్తున్నావు అని అడిగాడు కుమార్. అక్కడే ఉందిరా కిటుకు ఇపుడు ఈ చిల్లరంతా పోగుచేసి కమీషన్‌కి చిల్లర అమ్ముకోవడం ఒక లాభం. ఇరవై పైసల బదులు నేనిచ్చే అగ్గిపెట్టెలు, అలా అగ్గిపెట్టెలు అమ్మితే వచ్చే లాభం రెండవది ఇంకో విషయం చెబితే ఆశ్చర్యపోతావ్. ఆ అగ్గిపెట్టె ధర ఇరవై పైసలు అంటే అందులో కూడా లాభమేగా. ఒక చర్య వెనుక ఎన్ని లాభాలో ఇదంతా నీకు ఎందుకు చెబుతున్నాను అంటే నా తర్వాత నీవే కౌంటర్‌లో కూర్చుంటావు. కాబట్టి జాగ్రత్తగా నా ట్రిక్కులన్నీ వంటపట్టించుకో అని రహస్యంగా చెప్పాడు. సన్యాసిరావు కొడుక్కి... ఆ మరుసటి రోజే రమణరావు టీ తాగి బిల్ పే చేయడానికి కౌంటరు వద్దకు వచ్చి బిల్ ఎంత అని అడిగాడు? 75 పైసలు నవ్వుతూ కొడుకు వంక చూస్తు చెప్పాడు సన్యాసిరావు. కుమార్ కూడా ఆనందంగా ఉన్నాడు,. రమణరావు జేబు లోంచి మూడు అగ్గిపెట్టెలు తీసి ఒక అగ్గిపెట్టె పావలా. అంటే మూడు కలిపితే డెబ్బై అయిదు పైసలు. సరిపోయిందిగా వస్తా అంటూ వెళ్ళిపోయాడు. సన్యాసిరావు నోరలా తెరచి చూస్తుండిపోయాడు. పక్కనే కుమార్ తండ్రి వంక చూస్తు పకపక నవ్వసాగాడు

— ఎమ్. శ్రీనివాస్ జ్యోతి.